RegNo. M. 3152.

19-8-49 శుక్రవారము

# జమీన్ రైతు

2 'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 20 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 33



రాష్ట్రీయ స్వయంసేవక సంఘనాయకుడు శ్రీ గోల్వల్కర్ గతమాసంలో మద్రాసు పోతున్నపుడు నెల్లూరు రైల్వే స్టేషనులో తీసిన ఛాయాచిత్రం

★ ★ జమీందారీ రద్దుచట్టం అములు ★ ★

# 18 రోజులనాటికి 33 ఎస్టేట్లు మద్రాసు ప్రభుత్వ స్వాధీనం

## వెంకటగిరి, బొబ్బిలి, పిఠాపురం, విజయనగరం, చల్లపల్లి, మునగాల మున్నగునవి—

28-11.47 తేదీన శాసనసభలో ప్రవేశపెట్టబడి, జాయింట్ సెలక్టుకమిటీకి పంపబడి 27-10-48 తేదీ శాసనసభ ఆమోదమునుపొంది, తరువాత 25-11-48 తేది కౌన్సిలులో అంగీకరించబడి, 2-4-49 తేదీన గవర్నర్ జనరల్ ఆమోదమునుపొంది, 19-4-49 తేదీన చట్టముగా గెజెట్లో ప్రకటించబడిన జమీందారీ రద్దుచట్టము అములుబరచబోతున్నామని 13 తేది ప్రభుత్వం ప్రకటించినది.

పాలీనా వసూలబడి అయిదు లక్షలకుమించిన ఎస్టేట్లనున్నా, అనుభవనిమిత్తం మరికొన్ని చిన్న ఎస్టేట్లనున్నా తే 7-9-49 కి స్వాధీనపెట్టుకుంటామనిన్ని అన్నీ ఒక్కసారి స్వాధీనపెట్టుకో దానికి వీలులేదుకాబట్టి ముఠాలు ముఠాలుగా స్వాధీనపెట్టుకుంటామనీ, మొదటి ముఠాలో ఈక్రింద వుదహరించిన ఆంధ్రదేశంలోని ఎస్టేట్లు 23, తమిళదేశంలోని ఎస్టేట్లు 10, మొత్తం 33 ఎస్టేట్లను స్వాధీనపెట్టుకుంటున్నామనీ (ఈ ఎస్టేట్లలో "అన్డర్ టెన్యూర్" అనగా అగ్రహారాలు, మొఖాసాలు మున్నగు ఇనాం గ్రామములన్నీ చేరియున్నవి) దక్షిణజిల్లాలలోని చాలభాగం ఎస్టేట్లను రెండవముఠాగా తీసికొంటామనీ, మిగతా ఎస్టేట్లను పూర్తిగా వచ్చేసంవత్సరము స్వాధీనంచేసుకుంటామనీ ప్రకటించారు.

ఇనాం గ్రామముల విషయంలో సెటిల్మెంటు ఆఫీసరు ఇది ఎస్టేటుఅవునా, కాదా అని నిర్ణయించవలసియున్నది. కావున వీటిని స్వాధీనపరచుకొనుటకు కొంతకాలం పట్టును.

స్వాధీనపెట్టుకొన్న ఎస్టేట్ల సర్వేపని, యిప్పుడు రెండు సర్వేపార్టీలద్వారా జరిపించబడునని, కొరవపనికి తర్ఫీదునిచ్చి మరికొంత మందిని సిద్ధంచేయబడుననీ ప్రకటించబడింది.

శిస్తుతగ్గింపుపని చురుకుగా జరుగుతున్నదని ఎస్టేట్లను త్వరగా స్వాధీనంచేసుకునే అవసరం తమకు యేర్పడిందనే భావంగూడా ఆ ప్రకటనలో వున్నది.

ఎస్టేట్ల పరిహారవిషయమైన రూల్సు ప్రభుత్వం చేస్తున్నదనీ, ఆమోదంనిమిత్తం అక్టోబరు శాసనసభలో ప్రవేశపెట్టుటకు ఉద్దేశిస్తున్నది.

### స్వాధీన పెట్టుకొనబడు ఎస్టేట్లు
ఆంధ్రా:

(1) విజయనగరం
(2) బొబ్బిలి
(3) పిఠాపురం (ఈ ఎస్టేటుకు సంబంధించిన ఉభయ గోదావరులలోని ఎస్టేట్లు)
(4) కపిలేశ్వరపురం
(5) [illegible]
(6) వెంకటగిరి (దీనికిసంబంధించిన గుంటూరుజిల్లాలోని [illegible] తా॥ పశ్చిమ గోదావరిజిల్లాలోని [illegible] స్టేటు, చిత్తూరు జిల్లాలోని గ్రామములుకూడా)
(7) చల్లపల్లి యస్టేటు ఒకభాగం. (బందరుతాలూకాలోని 11 గ్రామాలు, విజయవాడ తాలూకాలోని గ్రామములు, [illegible] తాలూకా 9 గ్రామములుకూడా)

—తరువాయి 8-వ పేజీ.



## దేశభక్తుని అస్తమయం

ఉత్తమ దేశభక్తుడు, ఆంధ్రోద్యమ పితామహుడు శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు. 83 ఏట, 15 తేది వుదయం గుంటూరులో అస్తమించారని తెల్పుటకు విచారిస్తున్నాం. వీరి ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించుగాక.

## లోకాభిరామాయణం

—చుండి జగన్నాథం—

యుద్ధపీడ ప్రపంచానికి వదలిపోలే దాగుందను అని అమెరికానుంచి పర్యటనకై వచ్చిన ఒక బృందంతో పండిత జవహర్లాల్ నెహ్రూగారు చెప్పినాడు. యుద్ధాన్ని రూపుమాపి, మానవకోటికి హాయినిగూర్చే మర్మం ఒకటివున్నది. నెహ్రూతో సంప్రతించిన వారి దేశంలోనే దాని కీలుకున్నది. దాని ప్రభావం ఎటువంటిదా? యురేనియం, లేక ప్లుటోనియం ఇరవైరెండు పౌండ్లు ఆటం ఫిషన్ సామగ్రితో ఒక సంవత్సరం అమెరికాకు పూరా విద్యుచ్ఛక్తి సప్లయి అయిపోతుంది. క్రికెట్‌బాల్ అంత ఉండే అటుమంటి ఫిషన్ సామగ్రితో రైలుబండినిండా లోడ్‌చేసి, భూమండలం చుట్టూరు అనేక పర్యాయములు దానిని త్రిప్పవచ్చును.

బరువుపనులతో అవసరంలేకుండా ఆటంశక్తి చేస్తుంది. నిత్యం బ్రతుకో చావో అన్నట్లుండే బొగ్గుగనులలో భూగర్భ ప్రవేశంతో నిమిత్తం లేదు. నేను అపాయంతో కూడిన యంత్రం పని చాలావుంది. ఆటంశక్తి ఉపయోగంద్వారా అట్టిపని లేకుండా చేసుకోవచ్చును. [illegible] ముసంపి, భద్రంగా మానవుడు సుఖపడే కాలం వచ్చింది. ఆటంశక్తిని నిర్మాణాత్మకంగా ఉపయోగిస్తే.

ఏకప్రపంచ ప్రభుత్వంద్వారా ఆటంశక్తి నిర్మాణయుక్తంగా సర్వులకీ వాడికలే మంచిది.

కాని ఇంతలోనే యుద్ధమేఘములు అలుముకొంటున్నవి. పసిఫిక్‌రంగంలో అమెరికాజనరల్ మేనేజర్‌వల్ల జంగ్-కై-షేక్ వర్తిస్తున్నాడు. యూరప్‌లోని బ్రిటిష్ అమెరికాపక్ష దేశముల పార్లమెంటు తిరుపతి కార్యవర్గసభ కూడినవి. ఈ దేశాలన్నిటికీ ఏక పాసుపోర్టు (ప్రయాణానికి అధికారపత్రం) ఏక పేటెంట్ల కార్యాలయం (వ్యాపార సౌకర్యం) వుండవలె. సైంటిఫిక్, టెక్నికల్ విజ్ఞానమును పోగుచేసి, ఈదేశాలన్నీ పరస్పరం సహాయం చేసుకుంటవనికూడా తెలుస్తున్నది. అనగా ఆంగ్లో-అమెరికన్ కూటమి యూరప్‌లో తయారైనది.

★

ప్రొఫెసర్ [illegible] చరచర [illegible]. ఈ [illegible] ప్రఖ్యాత [illegible] అమెరికా ప్రభుత్వ [illegible]

—తరువాయి 8-వ పేజీలో.

